www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -240 మంగళవారం 12 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## తెలంగాణ ఏమీ కోల్పోలేదు

ఓ నలుగురి ఉద్యోగాలు మాత్రమే పోయాయి

కెసిఆర్ వ్యాఖ్యలపై సిఎం రేవంత్ సెటైర్లు

ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత




హైదరాబాద్,నవంబర్ 11 ప్రజావినికిడి:గత ప్రభుత్వ పెద్దలు నిరుద్యోగుల గురించి ఎప్పుడూ ఆలోచించ లేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఏమీ కలో÷-పోలేదని, ఓ కుటుంబంలో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ఖైరతాబాద్‌లో ఏఎంవీఐలకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు గతంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ బాట పట్టారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ పోరాట నేపథ్యమే ఉద్యోగాలని అన్నారు. సొంత రాష్ట్రంలో జాబ్ నోటిఫికేషన్లు వస్తాయని వారు ఆశించారన్నారు. కానీ గత పదేళ్లలో నిరుద్యోగులను దగా చేశారని అన్నారు.

మిగతా 2లో.

## అప్పుడే వణికితే ఎలా?

- ఢిల్లీలో అడుగుపెట్టగానే కెటిఆర్ ట్వీట్
- కేంద్రమంత్రి మనోహార్ కట్టర్‌తో భేటీ
- అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందంటూ ఫిర్యాదు
- తన ఢిల్లీ పర్యటన కాంగ్రెస్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నదని వ్యాఖ్య



ఢిల్లీ నవంబర్ 11 ప్రజావినికిడి:
నేను ఇప్పుడే ఢిల్లీ లో అడుగుపెట్టాను.. అప్పుడే హైదరాబాద్ ప్రకంపనలు ప్రారంభమైనట్లు తెలిసిందని..అప్పుడే వ ణికితే ఎలా..? అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కాంగ్రెస్ నేతలపై ఎక్స్ వేదికగా సె టైర్లు వేశారు. మాజీ మంత్రి కె.టి. రామారావు, తన బృందంతో సోమవారం హుటాహుటిన ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలిసి అమృత్ టెండర్ల విషయంలో జరిగిన అవినీతిపై కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశారు. కాగా.. తెలంగాణ రా ష్ట్రంలో అమృత్ పథకం టెండర్లపై విచారణ జరిపి అక్రమాలు వెలికి తీయాలంటూ గతంలో కెటిఆర్ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, టోచన్ సాహులకు లేఖ రాశారు. దీనిపై విచారణ చేసి ని జనిజాలు నిగ్గుతేల్చాలని, లేకుంటే కాంగ్రెస్ ప్ర భుత్వం పాల్పడే అవినీతిలో కేంద్రానికీ వాటా ఉందని నమ్మాల్సి వస్తుందని పేర్కొన్నారు కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేసేందుకు కాంగ్రెస్ పార్టీ నేతన్న కడుపు కొడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బతుకమ్మ చీరులతో నేతన్నలకు కేసీఆర్ ఉపాధి కల్పించారని చెప్పారు. ఆ బతుకమ్మ చీరలపై కాంగ్రెసోళ్లకు విపరీతమైన కక్ష అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వచ్చి నేతన్నల మగ్గాలను మళ్లీ ఆపిందని, వారిని అప్పులపాలు చేసిందన్నారు. వారికి మళ్లీ ఉరితాడునిచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రలా అంటూ గోరటి వెంకన్న పాడిన సాలెల మగ్గం సడుగులిరిగినయ్ అనే పాట కాంగ్రెస్ పాలనలో మళ్లీ యాదికొస్తున్నదని ఎక్స్ వేదికగా వెల్లడించారు.

## రైతులను ఇబ్బంది పెట్టే వ్యాపారులపై ఎస్మా

కఠిన చర్యలు తీసుకోండి

కొనుగోళ్లు సాఫీగా సాగేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

అధికారులను సూచించిన సీఎం రేవంత్



హైదరాబాద్,నవంబర్ 11 ప్రజావినికిడి:
ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అలాంటి వ్యాపారులపై అవసరమైతే ఎస్సెన్సియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు దృష్టికి రావటంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. రైతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో మోసాలకు పాల్పడటం, రైతులను గందరగోళానికి గురి చేయటం, రైతులను వేధించటం లాంటి సంఘటనలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.

మిగతా 2లో.

## సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం


ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు



న్యూఢిల్లీనవంబర్ 11 ప్రజావినికిడి:
భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగాజస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాతో.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు.. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ముగిసింది. దీంతో జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తర్వాత దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తదితరులు పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరిస్తున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా.. వచ్చే ఏడాది 2025 మే 13 వరకు సీజేఐగా కొనసాగుతారు. 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సంజీవ్ ఖన్నాఈ ఆరేళ్ల కాలంలో 117 తీర్పులు రాశారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా భాగస్వాములయ్యారు. ఈవీఎంల నిబద్ధతను సమర్థిస్తూ కీలకమైన తీర్పు వెలువరించారు.

మిగతా 2లో.



## 13 మంది ఐఏఎస్ ల బదిలీ

టూరిజం, కార్యదర్శిగా స్మితా సబర్వాల్

జీహెచ్ఎంసీ కమిషనర్ గా ఇలంబర్తి

ట్రాన్స్ కో సీఎండీగా కృష్ణ భాస్కర్

2లో.

## కులగణన, పూర్తయ్యాక కొత్త రేషన్‌కార్డులు

పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



2లో.

## ఉద్రిక్తంగా ఫార్మా భూసేకరణ

## కలెక్టర్ తదితరులపై గ్రామస్థుల దాడి

వికారాబాద్,నవంబర్ 11ప్రజావినికిడి:
జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్‌పై దాడి జరిగింది. కలెక్టర్ తోపాటు పలువురు అధికారులను రాళ్లతో తరిమికొట్టారు. ఈ ఘటన దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో జరిగింది. ఫార్మా కంపెనీపై అభిప్రాయ సేకరణకు కలెక్టర్ ప్రతిక్ జైన్,కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పలువురు అధికారులు వెళ్లారు. ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వాలంటూ రైతులను, గ్రామస్తులను కలెక్టర్, అధికారులు కోరారు. తాము భూములు ఇవ్వమంటూ ఒక్కసారిగా కలెక్టర్, అధికారులపై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడి నుంచి వెళ్ళిపోతున్న కలెక్టర్, అధికారుల వాహనాలను వెంబడించి రాళ్ళు, కర్రలతో దాడికి



యత్నించారు. ఈ దాడిలో అధికారుల పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ క్రమంలోలగ్గిచర్లలో ఫార్మా విలేజ్‌పై అభిప్రాయ సేకరణ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై మహిళా రైతు చేయిచేసుకుంది. వెనుక నుంచి కలెక్టర్ భుజంపై కొట్టడం కలకలం రేపింది. ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా రైతులు ఆందోళనకు దిగారు. కలెక్టర్, అధికారుల కార్లపై రాళ్లు రువ్వారు. రైతుల దాడిలో మూడు వాహనాలు ధ్వంసమయ్యాయి. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగ్గిచర్ల, పోలేపల్లి, హీకంపేట మూడు గ్రామాల్లో ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేసేందుకు మూడు వేల ఎకరాల సేకరణ కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు.

మిగతాది 2లో...

## బిసిల గురించి మాట్లాడే అర్హత లేదు

కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ పొన్నం



సిరిసిల్ల,నవంబర్ 11ప్రజావినికిడి:
బీసీలకు కాంగ్రెస్ ఒక్క హామీని నెరవేర్చలేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అసలు బీసీల గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు ఉందా అని ప్రశ్నించారు. కార్తీక సోమవారం సందర్భంగా వేములవాడలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోన్న సమగ్ర కుటుంబ సర్వే ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు కాదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి, కార్యనిర్వాహక పదవి , ప్రతిపక్ష పదవి బీసీ లకు, ఎస్సీలకు ఇవ్వాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న కుల సర్వే దేశ వ్యాప్తంగా జరగాలని డిమాండ్ ఉందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు సర్వేపై అక్కడక్కడా అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రభావితం కావద్దని ప్రజలను మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. వేములవాడ రాజన్నను మంత్రి పొన్నంతో పాటు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు దర్శించుకున్నారు.బీసీలను వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బేషరుతుగా క్షమాపణలు చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. దీంతో కెటిఆర్ వ్యాఖ్యలపై పొన్నం మండిపడ్డారు.

# 13 మంది ఐఏఎస్ ల బదిలీ

### టూరిజం, కార్యదర్శిగా స్మితా సబర్వాల్
### జీహెచ్ఎంసీ కమిషనర్ గా ఇలంబర్తి
### ట్రాన్స్ కో సీఎండీగా కృష్ణ భాస్కర్



హైదరాబాద్నవంబర్ 11(ప్రజావినికిడి:
రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణ యం తీసుకుంది. ఐఏఎస్‌లను బదిలీ చేయడంతో పాటు ఐఎఫ్ఎస్‌లను కూడా ప్రభుత్వం బదిలీ చేసింది. పరిపాలన సజావుగా సాగేందుకు ప్రభుత్వం భారీ ప్రక్షాళనను చేపట్టింది. అం దులో భాగంగా 13 మంది ఐఏఎస్‌లతో పాటు 8 మంది ఐఎఫ్ఎస్‌లకు స్థానచలనం కలిగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్ర ధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం రాష్ట్ర పైనాన్స్ కమిషన్ కార్యదర్శిగా ఉన్న స్మితా సబర్వాల్‌కు టూరిజం కల్చరల్ సెక్రటరీగా అదనంగా బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. బిసి వెల్ఫేర్ సెక్రటరీగా శ్రీధర్, మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీగా అనితా రామచంద్రన్, జీహెచ్ఎంసి కమిషనర్‌గా ఇలంబర్తి, డిప్యూటీ సిఎం ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగుతున్నకృష్ణ భాస్కర్‌ను ట్రాన్స్‌కో సిఎండీగా బాధ్యతలను అప్పగించారు. ఇక రవాణాశాఖ కమిషనర్‌గా సురేంద్ర మోహన్, పంచాయతీ రాజ్ డైరెక్టర్‌గా శ్రీజన, ఆయూష్ డైరెక్టర్‌గా చిట్టెం లక్ష్మి, ఆరోగ్యశ్రీ సీఈఓగా శివశంకర్, ఇంటర్మీడియట్ డైరెక్టర్‌గా కృష్ణ ఆదిత్య, కార్మిక శాఖ కమిషనర్‌గా సంజయ్ కుమార్, జిఏడి సెక్రటరీగా గౌరవ్ ఉప్పల్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా హరికిరణ్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక ఐఎఫ్ఎస్‌లకు సంబంధించి ప్రియాంకవర్గీస్, శివాల రాంబాబు, డా.సునీల్ ఎస్.హైరమత్, ఎస్.వి.ప్రదీప్‌కుమార్ శెట్టి, పి.శ్రీనివాసరావు, కె.శ్రీనివాస్, జే.వసంత, నవీన్‌రెడ్డిలను ప్రభుత్వం బదిలీ చేసింది.

# సుప్రీం చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)



ఎన్నికల బాండ్ల పథకం రద్దు, అధికరణం 370 రద్దును సమర్థిస్తూ తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. జనవరి 18, 2019న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ ఖన్నా ఆరు నెలల పదవీకాలం తర్వాత మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. ఏ హైకోర్టుకైనా ప్రధాన న్యాయమూర్తి కాకముందే సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందిన అతికొద్ది మంది న్యాయమూర్తులలో ఆయన ఒకరు. ఢిల్లీ యూనివర్సిటీలో న్యాయవిద్యను అభ్యసించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. 1983లో దిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. ట్యాక్సేషన్, ఆర్బిట్రేషన్, కమర్షియల్, కంపెనీ లా కేసులు వాదించారు. 2005 జూన్ 25న ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2006 ఫిబ్రవరి 20న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అంతేకాకుండా.. ఆదాయపు పన్ను శాఖకు సీనియర్ స్టాండింగ్ కౌన్సెల్‌గా, క్రిమినల్ కేసుల్లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, అమికస్ క్యూరీగా.. పలు విభాగాల్లో కీలక సేవలను అందించారు.

# ఉద్రిక్తంగా ఫార్మా భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో చాలా మంది రైతులు భూములను స్వచ్ఛంధంగా ఇచ్చేశారు. అయితే లగ్గిచర్ల గ్రామంలో ముందుగా ప్రజాభిప్రాయసేకణ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గ్రామానికి రెండు కిలో మీటర్ల దూరంలో తాత్కాలిక సభను నిర్వహించేందుకు అధికారులు యత్నించారు. అయితే గ్రామానికి దూరంగా ఉండటం వల్ల రైతులు, గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ అధికారులు, పోలీసులు గ్రామానికి వచ్చి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రయత్నించారు. ఇంతలోనే ఆందోళన మొదలైంది. ఈ క్రమంలో ఓ మహిళ.. కలెక్టర్ ప్రతీక్ జైన్ వెనుక నుంచి వచ్చి భుజంపై కొట్టింది. దీంతో ఆయన ముందకు తూలారు. ఈ క్రమంలో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గ్రామస్థులకు, అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. గ్రామస్థులు తమ ఆందోళనను తీవ్ర తరం చేశారు. అధికారులకు సంబంధించిన మూడు కార్లను ధ్వంసం చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు జిల్లా కలెక్టర్‌ను గ్రామస్థుల బారి నుంచి రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ప్రస్తుతం ఉద్రిక్తత కొనసాగుతోంది.

# తెలంగాణ ఏమీ కోల్పోలేదు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 50 వేల ఉద్యోగ నియామకపత్రాలు అందించామన్నారు. నియామకాల పక్రియ త్వరగా చేపట్టేలా పర్యవేక్షించామని వివరించారు. నిరుద్యోగుల కు నియామక పత్రాలు అందించడం నాకు సంతృప్తిని ఇస్తుందని అంటూ.. గత పాలకులు వాళ్ల ఉద్యోగాల గురించి మాత్రమే ఆలోచించారని మండిపడ్డారు. వారే తెలంగాణ ఎంతోకోల్పోయిందని అంటున్నారని మండిపడ్డారు. కొందరు డ్రగ్స్ తీసుకుంటూ దొరికినా మమ్మల్ని పట్టుకోవద్దని దబాయిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి ఇలాంటి దగుల్బాజీ పనులు చేస్తే ఎలా అన్నారు. ఫామ్‌హౌస్‌లో కొందరు మద్యం తాగి దీపావళి చేసుకుంటున్నారు. 10 నెలల్లో ఏం కోల్పోయిందో ప్రజలు తెలుసుకున్నారని ఒక పెద్దాయన అంటున్నారు. తెలంగాణ ఏం కోల్పోలేదు.. పెద్దాయన ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారు. చిచ్చుబుడ్లకు బదులు సారా బుడ్లతో కొందరు దీపావళి చేసుకున్నారు.గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ ఒక్కటైనా కట్టిందా? అలాంటి స్కూల్ నిర్మించలేదు కానీ.. ఆయన మాత్రం 10 ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. 2011లో రాష్ట్రంలో చివరిసారిగా గ్రూప్-1 పరీక్ష నిర్వహించారు. సుమారు 13 ఏళ్ల పాటు నిర్వహించలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా పట్టుబట్టి గ్రూప్-1 పరీక్షలు నిర్వహించాను. త్వరలో నియామక పత్రాలు అందజేస్తాను. అసెంబ్లీకి వచ్చి సమస్యలపై చర్చించడం ప్రతిపక్ష నేత బాధ్యత. ఆయన అసెంబ్లీకి రావాలని మేం అడుక్కోవాల్సిన పరిస్థితి ఉందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి ఇవాళ బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏం కోల్పోయిందో ప్రజలు గుర్తించాని అన్నారు. ఇకపోతే..నెలకొక సారి అయినా ఉన్నత ఉద్యోగంలో ఉన్నవాళ్లు స్వంత ఊర్లకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వెనుకబడ్డ వారి సమస్యలు అడిగి తెలుసుకోండని.. స్ఫూర్తి కలిగించండన్నారు. 'లీడర్ అంటే లీడ్ చేసే వాడు. కానీ గృహ ప్రవేశాలు అంటూ దావత్ లు చేసుకుంటున్నామని బయటకు చెప్తున్నారు. పోలీస్, రవాణా శాఖ వాళ్ళకి సూచిస్తున్న..నిన్న ఒక పెద్దయన చాలాకాలం తర్వాత బయటకి వచ్చి, జనం నష్ట పోయారు అంటాడు. నష్ట పోయింది మీ 4 నలుగురుకి ఉద్యోగం పోయింది అది మాత్రమే నష్టం. కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం వినియోగించుకుని మహిళలు బస్సులు ఎక్కుతున్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షలు వినియోగించుకుంటూ వైద్యం చేసుకుంటున్నారు.' అని సీఎం వ్యాఖ్యానించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. 500 రూపాయలకు గ్యాస్ అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్తగా ఎంపికైన ఏఎమ్‌వీఐలు సామాజిక బాధ్యత తీసుకుని స్థానిక పాఠశాలల్లో విద్యార్థుల వద్దకు వెళ్లి చదువుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణాను అడ్డుకోవడం లో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రూప్ 1 పరీక్షలను 12 ఏళ్లుగా నిర్వహించలేదు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 563 మందికి నోటిఫికేషన్ ఇచ్చాం అన్నారు.బడి దొంగలను చూశాం.. కానీ అసెంబ్లీకి రాని వారిని చూడలేదు. రెండవ సారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండవ విడత జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తాం.' అని సీఎం తెలిపారు. పక్క రాష్ట్రాల నుంచి ఇతర ప్రాంతాల నుంచి గంజాయి రవాణా ను అడ్డుకోవడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తుంది.

# రైతులను ఇబ్బంది పెట్టే వ్యాపారులపై ఎస్మా

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించాలని తెలిపారు. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్టు జిన్నింగ్ మిల్లులు ప్రకటించాయి. సీసీఐ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇకపై పత్తి కొనుగోలు చేయబోమని రాష్ట్ర జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. ఆదివారం సమావేశమైన సంఘం నేతలు పత్తి కొనుగోళ్ల నిలిపివేతకు సంబంధించి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, సీసీఐ సీఎండీకి లేఖ రాశాయి. పత్తి కొనుగోలులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అమలు చేస్తున్న అడ్డదిడ్డ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు లేఖలో పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో తెలంగాణలో రైతుల నుంచి పత్తి కొనుగోలుపై సీసీఐ ఎన్నడూ లేని విధంగా కొర్రీలు పెడుతున్నది. రెండు రోజుల క్రితం సీసీఐ తీసుకున్న నిర్ణయం ఇటు మిల్లులకు, అటు రైతులకు శరాఘాతంగా మారింది. మొన్నటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 318 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు చేసేది. కానీ శనివారం నుంచి సీసీఐ ఈ విధానాన్ని ఎత్తేసి కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. దీని ప్రకారం ఒక జిల్లాలోని మిల్లులకు ఎల్1, ఎల్2, ఎల్3.. ఇలా క్రమసంఖ్యను కేటాయిస్తుంది. క్లస్టర్ల వారీగా విభజించి మొదటి మిల్లులో సామర్థ్యం మేరకు కొనుగోళ్లు పూర్తయిన తర్వాతే మరో మిల్లులో కొనుగోళ్లు ప్రారంభిస్తుంది. అప్పటి వరకు మిగిలిన మి ల్లుల్లో ఎలాంటి కొనుగోళ్లు ఉండవు. సీసీఐ పత్తి కొనుగోలులో ఇష్టారీతిగా కొర్రీలు పెడుతూ తెలంగాణ రైతులను ఇబ్బంది పెడుతుంటే బాధ్యతగా వ్యవహరించాల్సిన మార్కెటింగ్ శాఖ చేష్టలుడిగి చూస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ సచివాలయానికి, మార్కెటింగ్ శాఖకు తిరగడానికే సరిపోతున్నారని, క్షేత్రస్థాయిలో పరిస్థితిని చక్కదిద్దడంలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పత్తి కొనుగోలులో రైతుల ఇబ్బందులు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. సచివాలయంలో కూర్చొని సమీక్షలు చేసినంత మాత్రాన సమస్యలు పరిష్కారమవుతాయా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ వెళ్లి సీసీఐ అధికారులను కలిసి తేమ శాతం సడలింపుపై, కొత్తగా అమలు చేస్తున్న నిబంధనల తొలగింపుపై ఎందుకు విజ్ఞప్తి చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు.

# కులగణన, పూర్తయ్యాక కొత్త రేషన్‌కార్డులు

హైదరాబాద్,నవంబర్ 11(ప్రజావినికిడి:
లక్షలాది మంది ఎదురు చూ స్తున్న కొత్త రేషన్ కార్డులపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కులగణన, ధాన్యం సేకరణ పూర్తయ్యాక తెల్లరేషన్ కార్డుల జారీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ అనాలోచిత నిర్ణయాల వల్ల పౌర సరఫరాల శాఖ నిర్వీర్యమైందని ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ శాఖలో రూ.55 వేల కోట్ల అప్పుని రూ.11 వే ల కోట్లకు తగ్గించామన్నారు. ధాన్యం సేకరణ విషయంలో ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహించారని, ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారులతో పర్యవేక్షణ పె ట్టామన్నారు. ఏ కొనుగోలు కేంద్రంలోనైనా ధాన్యం సక్రమం గా కొనుగోలు చేయకపోతే వెంటనే తాము జోక్యం చేసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పాలనలో రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేశాక రెండు నెలలైనా ధాన్యం డబ్బులు పడలేదన్నారు. ప్రస్తుతం తాము ధాన్యం సేకరించిన రెండు మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామన్నారు.కొన్ని చోట్ల మిల్లర్లు సహాయనిరాకరణ చేస్తున్నారని, మరి కొన్ని చోట్ల జరుగుతున్న చిన్న చిన్న సంఘటనలపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. మిల్లర్లు కొనుగోలు చేయకుంటే స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ ద్వారా 30 లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్ స్పేస్ ను సిద్ధం చేసుకున్నామన్నారు. మిల్లర్లు కొనుగోలు చేయకుంటే ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ రాజకీయ అవసరాల కోసం ఏమైనా మాట్లాడుతుండవచ్చని, కానీ సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ గతంలో కంటే ప్రస్తుతం చాలా మెరుగ్గా పని చేస్తున్నదన్నారు. మూసీపై బీఆర్ఎస్ కావాలనే రాద్ధాంతం చేస్తున్నదని, మూసీ పునరుజ్జీవాన్ని నల్గొండ ప్రజలు స్వాగతిస్తున్నారని చెప్పారు. సీఎంగా రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క, మంత్రులుగా మేమంతా ఓ టీమ్ గా సమిష్టిగా ముందుకు వెళు_న్నామన్నారు. సుప్రీం కోర్టు తీర్పు స్టడీ చేశాకే వర్గీకరణపై సబ్ కమిటీ ఏర్పాటు అయిందని, వర్గీకరణపై వన్ మెన్ జ్యుడిషియల్ కమిషన్ కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ విషంలో ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ముందుకు వెళ్తామన్నారు.

# మోడీ పరివారమో..గాంధీ పరివారమో తేల్చుకోండి

### కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో మైనార్టీలే కీలకం మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను గెలిపించండి
### జాతీయ విద్యాదినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్ 11(ప్రజావినికిడి:
రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో మైనారిటీలు కీలక పాత్ర పోషించారని, హిందూ, ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మీరంతా అండగా ఉంటే విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు జరిగాయి... ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని, ఒకటి మోదీ పరివార్, రెండోది గాంధీ పరివార్ అని అన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ పనిచేస్తోందని, దేశ సమైక్యతకు గాంధీ పరివార్ కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు మెరుగైన విద్య అందించేందుకు ఆనాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ముస్లింలను మేము ఓటర్లుగా చూడటంలేదని, సోదరులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని కూడా ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, అందుకే మైనారిటీ మంత్రి ఇచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. కానీ షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారులుగా చేసామని, అమీర్ అలీ ఖాన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామని, కార్పొరేషన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ఇప్పటి వరకు సీఎంవోలో మైనారిటీ అధికారిని నియమించలేదని, మన ప్రభుత్వంలో సీఎంవోలో ఒక మైనారిటీ అధికారిని నియమించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో మైనారిటీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం





ఇచ్చిందన్నారు. మోదీ పరివార్‌తో ఉండాలో.. గాంధీ పరివార్‌తో ఉండాలో మీరే నిర్ణయించుకోండన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు మైనారిటీలు కృషి చేయాలని పిలుపిచ్చారు. దేశంలో కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, మహారాష్ట్రలో మహావికాస్ అగాడి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. దేశంలో మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకు విశ్రమించొద్దని సీఎం రేవంత్ రెడ్డి పిలుపిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో వైఎస్సార్ ప్రభుత్వం 4శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని అన్నారు. వాటిని తొలగించేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపించారు.మోదీ వర్గం గెలిస్తే మైనార్టీలకు రక్షణ ఉండదని అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న మహారాష్ట్ర, జార్ఖండ్?లో ఉన్న స్నేహితులకు, బంధువులకు కాంగ్రెస్‌ను గెలిపించాలని చెప్పాలని కోరారు. మోసాల బజారులో ప్రేమ దుకాణం తెరిచేందుకే రాహుల్ గాంధీ కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని చెప్పారు. ఈ సందర్భంగా చార్మినార్ వద్ద జాతీయ జెండా ఎగురవేసి, హిందూ, ముస్లిం భాయి భాయి అని చాటారని చెప్పారు. అప్పుడు మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ కూడా సద్భావన యాత్ర సందర్భంగా చార్మినార్ వద్ద జెండా ఎగరవేశారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం భారతదేశంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోతుందని అన్నారు. ప్రాంతీయ పార్టీల ముసుగులో షేర్వానీ వేసుకొని మీ మధ్య కూర్చొని బిర్యానీ తిన్నవాళ్లను నమ్మొద్దంటూ పరోక్షంగా కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ఇక్కడ గెలిచిన వాళ్లు ఢిల్లీ వెళ్లి మోదీకి మద్దతు ఇస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాలు గెలువాలని అన్నారు.

# కడప అమీన్ పీర్ దర్గాలో జరగనున్న ఉర్సు కార్యక్రమం..

**కేటీఆర్ కు ప్రత్యేకంగా ఆహ్వానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఆయనతోపాటు మాజీ హోంమంత్రి మహమూద్ అలీ..**

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తో పాటు ఆహ్వాన పత్రికను అందించిన ముస్లిం పెద్దలు..**

**నవంబర్ 16 నుండి నవంబర్ 20 వరకు ఉర్సు కార్యక్రమాలు..**



ప్రజావినికిడి,(షాద్ నగర్): ముస్లిం సంప్రదాయం ప్రకారం దర్గాలలో ఉర్సు కార్యక్రమాలు, గంధం కార్యక్రమాలు, ఫాతియాలు ఇవ్వడం లాంటి కార్యక్రమాలు ఆనవాయితీగా జరుపుకుంటూ ఉంటారు.అలాగే కడపలో ప్రసిద్ధిగాంచిన అమీన్ పీర్ దర్గా హజరత్ సూఫీ సర్ మస్త్ సాని చిల్లా కష్ క్వాజా సయ్యద్ షా ఆరిఫుల్ల హుస్సేయిని ఉత్సవాలు ఈనెల 16వ తేదీ నుండి ప్రారంభమై ఇదే నెల 20వ తేదీన ముగుస్తాయని ఖ్వాజ సయ్యద్ షా ఆరిపుల్లా హుస్సేనీ తెలిపారు.ఈ సందర్భంగా పురస్కరించుకొని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి వెంట రాగా మాజీ హోంమంత్రి మహమూద్ అలీ,ముస్లిం పెద్దలు సాధక్,ఎస్కె బాజీ, అఫ్జల్,షైక్ అలాగే నవాజ్,అబ్జల్ తదితరులు వెళ్లి భారత రాష్ట్ర సమితి మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు ఉర్సు ఆహ్వాన పత్రికను అందజేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ సంతోషం వ్యక్తం చేస్తూ కచ్చితంగా కార్యక్రమాల్లో పాల్గొంటానని తెలిపారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...



ప్రజావినికిడి,(షాద్ నగర్):
రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ బర్రె రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తపేటలోని అంబేద్కర్ నగర్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసి సేవా దాతృత్వంను చాటుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ద్వారా బడుగు బలహీన వర్గాలకు చేయూత లభిస్తుందని రాజ్ కుమార్ తెలిపారు.దేశ ప్రజల కొరకు ప్రాణాలు అర్పించిన గొప్ప కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం అని రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చూడడమే తమ అంతిమ లక్ష్యమని బర్రె రాజ్ కుమార్ పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆ భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని బర్రె రాజ్ కుమార్ ఆ భగవంతుని వేడుకున్నారు.

# నేడు వికారాబాద్ జిల్లాలో ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో నిరసన..



ప్రజావినికిడి, (నాంపల్లి) :
విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి,కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద చేసిన దాడిని తెలంగాణ ఎన్జీవోల సంఘం తీవ్రంగా ఖండించి వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా నిరసనకు పిలుపునిచ్చింది. ఉద్యోగులందరూ తెలంగాణ ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసనను చేపట్టనున్నట్టు తెలంగాణ ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,ఎస్.ఎం. హుస్సేన్ (ముజీబ్) ప్రధాన కార్యదర్శి, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు,ఎం. సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్,వికారాబాద్ జిల్లా టిఎన్జీవోల అధ్యక్షుడు శివకుమార్,కార్యదర్శి అబ్దుల్ భాషా తదితర టీఎన్జీవో నాయకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# పెయింటింగ్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
నియోజకవర్గ పరిధిలోని ఎల్బీనగర్ నుంచి మంద మల్లమ్మ పోయే అండర్ పాస్ ఇరువైపులా ఉన్న గోడలపై మంచి ఆకర్షణీయమైన రంగులతో నిర్మిస్తున్న నేపథ్యంలఆ 55 ప్రదేశంలో ఖ్దిబుక్ర్కోజు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గక్ పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నగరం అందంగా కనిపించాలి,రోడ్లపై ప్రయాణించే ప్రయాణికులకు రోడ్లు శుభ్రంగా ఉండి కనువిందు చేసే విధంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఎల్బీనగర్ నియోజకవర్గ రూపురేఖలు మార్చి అద్భుతంగా తీర్చిదిద్దుతాము అని తెలపడానికి ఇదే నిదర్శనం అని తెలిపారు..ప్రతి చిన్న అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పనులు చేయడం జరుగుతుందని అన్నారు.అలాగే చింతలకుంట అండర్ పాస్ ప్రక్కన అలాగే నాగోల్ బ్రిడ్జి వద్ద కూడా గోడలపై పెయిటింగ్ పనులు ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త మధు సాగర్,సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మార్షల్ ఆర్ట్స్ 2024 సంవత్సరం కరాటే పోటీలలో

# మాస్టర్ సుదర్శన్ ఆధ్వర్యంలో మునగనూరు విద్యార్థుల ప్రతిభ..

ప్రజావినికిడి,(ఇంజాపూర్):
తెలంగాణ రాష్ట్ర మార్షల్ ఆర్ట్స్ 2024 సంవత్సరం కరాట పోటీలు ఆదివారం రోజున తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఇంజాపూర్ లో ప్రారంభమయ్యాయి తెలంగాణ రాష్ట్రం నుండి జిల్లాల వారీగా 600 మంది కరాటే విద్యార్థులు కరాటే పోటీల్లో పాల్గొన్నారు. అదేవిధంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని మునగనూరు కు చెందిన 20 మంది కరాట విద్యార్థులు కరాట సీనియర్ మాస్టర్ సుదర్శన్ ఆధ్వర్యంలో ఇంజాపూర్ కరాటే పోటీలలో పాల్గొన్నారు. ఈ కరాటే పోటీల్లో మంచి నైపుణ్యత ప్రతిభ కనబరిచి కరాటే విద్యార్థులు బహుమతులు




గెలుచుకున్నారు. బహుమతులు గెలుచుకున్న వారు లక్ష్మీకాంత్ సిల్వర్, విక్రమ్ సిల్వర్,జోత్స్న గోల్డ్,రేవతి గోల్డ్,విశ్లేష గోల్డ్,భార్గవ్ సిల్వర్, విగ్నేష్ సిల్వర్,వైష్ణవి గోల్డ్,మేఘన గోల్డ్, శాన్విక బ్రాంజ్,హారిక బ్రాంజ్,తస్విక్ గోల్డ్, అరుణవ్ సిల్వర్,బాలేశ్వరి గోల్డ్,రాధా గోల్డ్,అంజలి ప్రియ గోల్డ్,కార్తీక్ గోల్డ్, బహుమతులు గెలుచుకున్న వారిని మాస్టర్ సుదర్శన్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,మా కరాట విద్యార్థులు ఎంతో ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారని రానున్న రోజులలో మరెన్నో కరాట పోటీలలో మా విద్యార్థులు పాల్గొంటారని ఆత్మ రక్షణ కోసం కరాట నేర్చుకోవడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని ముఖ్యంగా ఆడపిల్లలకు కరాట ఎంతో అవసరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో సహకారం అందించిన మాస్టర్లు దిలీప్ రాజ్ చందా పాల్గొన్నారు.

## బొడుసు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలోఅబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో

# అఖిల భారత యాదవ మహాసభ సదర్ సమ్మేళనం..



ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్ మెట్టు):
మండలంలో అఖిల భారత యాదవ మహాసభ సదర్ సమ్మేళనం బొడుసు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.అఖిల భారత యాదవ మహాసభ సదర్ సమ్మేళనం దున్నపోతుల విన్యాసాలతో ఆటపాటలతో అన్ని గ్రామాల నుండి దున్నపోతులతో వస్తున్న అసోసియేషన్ వారికి ఘనంగా స్వాగతం పలికారు. వారికి సాలువతో ఘనంగా సన్మానించి షీల్డ్ తో సత్కరించారు. యువకుల కోలాహలం యాదవ్ కుల బంధుమిత్రులతో ఘనంగా సదర్ సమ్మేళనం నిర్వహించారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం అధ్యక్షులు బొడుసు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీరాముల యాదవ్ కాంటెస్టెడ్ బోనగిరి కాంటెస్ట్ ఎంపీ క్యామ మల్లేష్ యాదవ్ మాజీ గొర్ల కాపర చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ పోచబోయిన ఈశ్వరమ్మ యూసఫ్ గూడ నవీన్ యాదవ్ అఖిలభారత యాదవ్ మహాసభ నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి ఆయిల బోయిన రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి డి హరిబాబు యాదవ్ మాజీ కార్పొరేటర్ కుత్బుల్లాపూర్ మాజీ సర్పంచ్ ముద్దం వీరస్వామి యాదవ్ రంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు పెరమోని లక్ష్మీపతి యాదవ్ యువజన జిల్లా జనరల్ సెక్రెటరీ బొడుసు సాయి యాదవ్ బోడుప్పల్ కార్పొరేటర్ జెడిగి మహేందర్ యాదవ్ . వెంకటేష్ యాదవ్ యాదవ సంఘం కుల బంధువులు పాల్గొన్నారుమండలం అఖిల భారత యాదవ మహాసభ సదర్ సమ్మేళనం దున్నపోతుల విన్యాసాలతో ఆటపాటలతో అన్ని గ్రామాల నుండి దున్నపోతులతో వస్తున్న అసోసియేషన్ వారికి ఘనంగా స్వాగతం పలికారు వారికి సాలువతో ఘనంగా సన్మానించి షీల్డ్ తో సత్కరించారు. యువకుల కోలాహలం యాదవ్ కుల బంధుమిత్రులతో ఘనంగా సదర్ సమ్మేళనం నిర్వహించారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం అధ్యక్షులు బొడుసు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీరాముల యాదవ్ కాంటెస్టెడ్ బోనగిరి కాంటెస్ట్ ఎంపీ క్యామ మల్లేష్ యాదవ్,మాజీ గొర్ల కాపర చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, పోచబోయిన ఈశ్వరమ్మ,యూసఫ్ గూడ నవీన్ యాదవ్, అఖిలభారత యాదవ్ మహాసభ నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి ఆయిల బోయిన రమేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి డి హరిబాబు యాదవ్ మాజీ కార్పొరేటర్ కుత్బుల్లాపూర్ మాజీ సర్పంచ్ ముద్దం వీరస్వామి యాదవ్, రంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు పెరమోని లక్ష్మీపతి యాదవ్, యువజన జిల్లా జనరల్ సెక్రెటరీ బొడుసు సాయి యాదవ్,బోడుప్పల్ కార్పొరేటర్ జెడిగి మహేందర్ యాదవ్,వెంకటేష్ యాదవ్, యాదవ సంఘం కుల బంధువులు పాల్గొన్నారు.

## లోక్ మంథన్ 2024 లో భాగంగా

# భారతదేశ అతిగొప్ప సంస్కృతిక ప్రదర్శన..

**లోక్ మంథన్ కార్యక్రమంలో పాల్గొనండి భారతీయ కళలను సంస్కృతిని తెలుసుకోండి..**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
నవంబర్ 21 నుండి 24 వరకు హైదరాబాద్ హైటెక్ సిటీ లో శిల్పారామంలో లోక్ మంథన్ కార్యక్రమం నిర్వహిస్తుంది.దీనికి సంబంధించిన పోస్టర్ ను వివేకానంద డిగ్రీ కాలేజీ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివేకానంద విద్యా సంస్థల కరస్పండెంట్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి లోక్మంతన్ కార్యక్రమం రాష్ట్ర కోఆర్డినేటర్ రామకృష్ణ, ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి, యువమోర్చ నాయకులు ప్యాట అశోక్,కాకతీయ స్కూల్ డైరెక్టర్ వంశీ కృష్ణ, వివేకానంద కళాశాల డైరెక్టర్ వి.విజయ్ కుమార్, విశ్వభారతి జూనియర్ కాలేజీ మధు,బిఏఎమ్ డిగ్రీ



కాలేజీ నర్సింహా, కాకతీయ స్కూల్ డైరెక్టర్ స్వాతి రెడ్డి తదితరులు పాల్గొని ఆవిష్కరిచారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,భారత దేశంలోని ప్రాచీన కాలం నుండి ఉన్నటువంటి సంస్కృతి కళలను లోక్మంతన్ వేదిక ద్వారా ప్రదర్శన జరుగుతుందని అన్నారు.అస్సాం నుండి మొదలుకొని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నార్త్ ఈస్ట్ నుండి గుజరాత్ వరకు దేశంలో ఉన్నటువంటి ప్రాచీన కళల ప్రదర్శన జరుగుతుందని,ఆ కళలను మళ్ళీ పునర్జీవం చేసుకోవడం కోసమే ఈ లోక్మంతన్ యొక్క ముఖ్య ఉద్దేశమని,ఈ కార్యక్రమం ప్రతీ 2 సంవత్సరం లకు ఒక సారి నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా మొదటి సారి హైదరాబాద్ లో నిర్వహించడం మనమందరం మన సంస్కృతిని తెలుసుకునే అవకాశం వచ్చింది కాబట్టి, నాలుగు రోజులపాటు జరగబోయే కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ కూడా భాగస్వాములయి, మన సంస్కృతిని తెలుసుకొని వాటి పరిరక్షణ కోసం కృషి చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో షాద్నగర్ నుండి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# క్షత్రియ రాజ్ పుత్రులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి..

### క్షత్రియ రాజ్ పుత్ సంఘం

ప్రజావినికిడి,(అంబర్ పేట్):
54 లక్షల జనాభా కలిగి ఉన్న క్షత్రియ రాజ్ పుత్రులకు కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ క్షత్రియ రాజ్ పుత్ సంఘం అధ్యక్ష,ఉపాధ్యాక్షులు జై వీర్ సింగ్ హరి నారాయణ సింగ్ లు విన్నవించారు. హైదరాబాద్ అంబర్ పేట్ మహారాణ ప్రతాప్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర క్షత్రియుల దసరా దీపావళి సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే




మక్కన్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్షత్రియ రాజపుత్ సంఘం అధ్యక్ష, ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్రంలో క్షత్రియులు రాజకీయాల వైపు పయనించవలసిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. రాష్ట్రం మొత్తం మీద ఒకే ఒక ఎమ్మెల్యే ఉండడం ఆనందదాయకమన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వానికి ఎలాంటి సహాయ, సహకారాలు అడగకుండా క్షత్రియులు ఉన్నారన్నారు. నేడు క్షత్రియ బొందిలి కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు.
క్షత్రియ సమాజంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో అందరికీ చేయూతనివ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని తమ జనాభా శక్తిని ప్రదర్శించడానికి అతి త్వరలో నిజాం కాలేజ్ లేదా ఎల్బీ స్టేడియంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు నిర్వహించనున్నట్లు క్షత్రియ సభ ఉపాధ్యక్షుడు హరి నారాయణ సింగ్ వివరించారు.కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి క్షత్రియ రాజ్ పుత్ అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..

**మార్కెట్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు..**

**రైతులకు భోజనాలు వడ్డించిన ఎమ్మెల్యే శంకర్..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండల కేంద్రంలో ఎలికట్ల గ్రామంలో ఫరూఖ్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని షాద్ నగర్ శాసనసభ్యులు, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. రైతులు దళారులను విశ్వసించకూడదని నేరుగా ప్రభుత్వానికి ధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.రైతుకు ప్రభుత్వం ద్వారా మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ సుధాకర్,అగ్రికల్చర్ ఎడి రాజారత్నం, కొందుర్గు వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ బక్కన్న యాదవ్, వైస్ ఛైర్మన్ పాండు రంగా రెడ్డి,బాబు నాయక్ కాంగ్రెస్ నాయకులు బాబర్ అలీ ఖాన్, శ్రీకాంత్ రెడ్డి,అగ్గనూర్ బస్వ%శీ%,సాధిక్ భాయ్, ఇబ్రహీం రైతులు తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు అన్న వితరణ చేసిన ఎమ్మెల్యే**

షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ యాడ్ లో మర్చంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రైతులకు కోసం ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యదయ్య యాదవ్, సిద్దిక్ భాయ్, కొంకళ్ళ చెన్నయ్య బాబర్ ఖాన్,అగ్గనూర్ బస్వ%శీ%, ఇబ్రహీం,బాలరాజ్ గౌడ్,ఖదీర్,ముబారక్ అలీ ఖాన్,ప్రకాష్ గుప్తా, చెన్నారెడ్డి, పెంటయ్య,మల్లప్ప,కోట్ర రాజు,వెంకటేష్, జగదేశర్,శ్రీకాంత్, శ్రీనాద్,శ్రీను,గోవర్ధన్ రెడ్డి ,సరాపు మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందోజు శ్రీనివాసాచారికి విశ్వకర్మ లీడర్ అవార్డు..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్): నవంబర్11: విశ్వకర్మ విజ్ఞాన కేంద్రం న్యూఢిల్లీ లో ఈనెల 13న విశ్వకర్మ సామాజిక వర్గానికి చెందిన అంబోజు శ్రీనివాసచారి సామాజిక సేవలో అశేషమైనటువంటి కృషిని హర్షిస్తూ ఒక మంచి నాయకత్వ లక్షణాలున్న నాయకుడు కమ్యూనిటీ ఎదుగుదలకు సంక్షేమానికి సమన్వయకర్తగా ఆయన చేస్తున్న కృషికి అభినందనలు తెలియజేస్తూ విశ్వకర్మ లీడర్ అవార్డును అందజేయనున్నారు ఆయన ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ముందస్తుగా వారికి శుభాభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.




## మానవత్వాన్ని చాటుకున్న బండి సంజయ్..





ప్రజావినికిడి,(హుజురాబాద్):
హుజురాబాద్ నియోజకవర్గం సింగాపూరం సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురైన యువతి.
లారీ కింద ఇరుకున్న మానకొండూర్ మండలం ఖెల్లడ గ్రామానికి చెందిన యువతి దివ్య శ్రీ.
ములుగు పర్యటనకు వెళ్తు ప్రమాదాన్ని చూసి తన వాహనాన్ని ఆపిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్.అటువైపు వెళుతున్న లారీలను ఆపి జాకీలు, కత్తెర తెప్పించిన బండి సంజయ్.
జుట్టు కత్తిరించి యువతి ప్రాణాలను కాపాడిన స్థానికులు.
గాయాలపాలైన యువతిని కరీంనగర్లోని లైఫ్ లైన్ ప్రైవేట్ ఆసుపత్రికి పంపి..చికిత్సకు అయ్యే ఖర్చును తానే చెల్లిస్తానని ఆసుపత్రి వైద్యులకు చెప్పిన బండి సంజయ్.

# ఒక్క కేసుకే వణుకా?

ఖమ్మంనవంబర్ 11ప్రజావినికిడి:
ఈ -కా రు రేస్ అక్రమాల కేసు నుంచి బయటపడేందుకు ఢిల్లీలోని బిజెపి పెద్దల దయాదాక్షిణ్యాల కోసం వారి కాళ్ళపై పడి ప్రాధేయేపడేందుకు బిఆర్ఎస్ నేత కెటిఆర్ హడావుడిగా ఢిల్లీకి వెళ్ళారని మం త్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం, చిన్నవెంకటగిరిలో జరిగిన ఒ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. కెటిఆర్పై ఘాటై న వ్యాఖ్యలు చేశారు. రెండు రోజుల్లో గ వర్నర్ నుంచి అనుమతి రాగానే ఈ -కా రు రేసు కేసులో ప్రజాప్రతినిధిని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. బిజెపి నేతలకు పాదాభివందనం చేసినా లాభం లేదని, చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని, తన పని తాను చేసుకుంటూ వెళ్తుందని వ్యాఖ్యానించారు. “ఈ నిమిషంలో మీ రు ఎక్కడఉన్నారు.. కేంద్ర మంత్రితో మీకున్న పని ఏమిటి.. మీరు మంత్రిగా,మీ నాయన ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఈ కారు రేస్ విషయంలో జరిగిన అవకతవకలను కప్పిపుచ్చుకునేందుకు, అందులో నుంచి బయట పడేందుకు ఢిల్లీ వెళ్లావా కెటిఆర్’ అంటూ మంత్రి పొంగులేటి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అదానీ, అంబానీ, బిజెపిలోని నెంబర్ వన్, టూ, త్రీలను కలిసి కాళ్లు మొక్కి, కేసును పక్కదారి పట్టించేందుకే ఢిల్లీ వెళ్లారంటూ ఫైర్ అయ్యారు. తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. ఈ కారు రేసు కేసులో ఓ ప్రజాప్రతినిధిని ప్రశ్నించాలంటే గవర్నర్ నుంచి అనుమతి తప్పనిసరి అని, 13 రోజుల క్రితమే అనుమతి కోసం ఏసిబి గవర్నర్కు లేఖ రాసిందని, మరో రెండు రోజుల్లో క్లియరెన్స్ రానుందని.. దానిని నిలిపివేసేందుకు కెటఆర్ హడావిడిగా ఢిల్లీ వెళ్లారని, ఢిల్లీలో ఉండే కేంద్ర పట్టణాభివ్రద్ది శాఖ మంత్రిని ప్రాధేయపడి కేసును



పక్కదారి పట్టించేందుకు ఢిల్లీ వెళ్లారా? అని పశ్నించారు.‘అదానీ, అంబానీ, ఆర్ఎస్ఎస్, బిజెపిలోని నెంబర్ వన్, టూ వద్దకు వెళ్లి గతంలో లిక్కర్ స్కాం కేసులో మీ చెల్లి కవిత కేసులో బెయిల్ సంపాదించుకున్న విధంగా ఈ కేసులో కూడా కేంద్ర పెద్దల సహాయం పొందేందుకు వెళ్లింది నిజం కాదా? ఆధారాలతో సహా నిరూపించడానికి సిద్ధం అన్నారు.“ ఏ బాంబో పేలుతుందో మీకు తెలిసే, రాబోయే రెండు రోజుల్లో జరిగే పరిణామాలు పసిగట్టే హుటాహుటిన ఢిల్లీకి పరుగులు తీశారన్నారు. ఏ తప్పు చేయనప్పుడు ఎందుకు ఉలికిపడుతున్నారని.. ఏదో కొంపలు అంటుకున్నట్లు ఢిల్లీకి ఎందుకు ప్రయాణం అయ్యారని నిలదీశారు. ఫార్ములా ఈరేసింగ్ నిర్వహణకు విదేశాల్లోని సంస్థలకు 55 కోట్లను ఏవిధంగా మళ్లించారని మంత్రివర్గ తీర్మానం లేకుండా, ముఖ్యమంత్రి అనుమతి లేకుండా కెటిఆర్ విదేశాల్లోని తన తొత్తు సంస్థలకు నిధులు మళ్లించారని ఆరోపించారు. ఫార్ములా %-% ఈరేసింగ్ నిర్వహణకు సంబంధించిన కంపెనీతో ఒప్పందం కుదుర్చుకోకముందే కెటిఆర్ నిధులను మళ్లించారని, ఎవరి అనుమతి తీసుకోకుండా రూ.55 కోట్ల నిధులను ఏవిధంగా మళ్లించారని ప్రశ్నించారు. ఫార్ములా %-% ఈరేసింగ్ లో ఏ చట్టం ప్రకారం విదేశాలకు నిధులను పంపారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.
అన్నీ బయటపెడితే అంతరిక్షంలో వెళ్లి దాక్కోవాలి
పదేళ్ళ కాలంలో అధికారంలో ఉండి, దొర పరిపాలన చేసిన రోజుల్లో విద్యుత్, కాళేశ్వరం, భూములు, సమాచార శాఖ వంటి అనేక శాఖల్లో అవినీతి రాజ్యమేలిందని, వాటి లెక్కలు తీస్తే బిఆర్ఎస్ నాయకులు భూమ్మీద కాదు.. అంతరిక్షంలో దాక్కోవాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ఏడో వింత తర్వాత ఎనిమిదో వింత అన్న కేసీఆర్.. ఆ ఎనిమిదో వింత ఎవరూ కూలగొట్టక ముందే కుంగిపోవడానికి కారకులు ఎవరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కూడా దర్యాప్తు ముందుకు సాగుతుందని, ఖమ్మం జిల్లాలో తన ఫోన్ ను కూడా ట్యాపింగ్ చేశారని, ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోబోమని,జిల్లాలో జరిగిన డబుల్ బెడ్ రూం ఇండ్ల అవకతవకల్లో కూడా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇద్దరు, ముగ్గురు పెయిడ్ ఆర్టిస్టులకు కండువాలు కప్పి.. ‘మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే, ఇందిరమ్మ ప్రభుత్వం అరెస్టులు చేయాలని చూస్తోంది’ అనడం సిగ్గుచేటన్నారు. గతంలో దోచుకోకుండా మిగిలి ఉన్న దానిని మళ్లీ వచ్చి దోచుకుందామంటూ హితబోధ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ఉన్న నాయకులను చేజారి పోకుండా వారిని నమ్మించేందుకు కష్టపడటం చూసి నవ్వొచ్చిందని అన్నారు. పేదవారి స్వార్జితాన్ని ఏనాడూ కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చదని, అక్రమంగా నిర్మాణాలు చేసిన బడాబాబుల విషయంలో మాత్రం ఉరుకునే ప్రసక్తే లేదన్నారు.

## కులగణనకు 75 అంశాలు ఎందుకు


**అభాసు పాలవుతున్న ప్రభుత్వం**

**మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విమర్శలు**



హైదరాబాద్,నవంబర్ 11ప్రజావినికిడి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోందని, ప్రభుత్వం కూడా అబాసు పాలవుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. సోమవారం ఆయన బన్సీలాల్ పేట డివిజన్లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులాల వారీగా జనాభాను గుర్తించేందుకు చేపట్టిన కుల గణన సర్వేకు 75 అంశాలతో కూడిన ప్రొఫార్మా ఎందుకని ప్రశ్నించారు. సర్వే కోసం వెళ్లే ఎన్యుమరేటర్లు సైతం ప్రజల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తు చేశారు. సర్వేలో అడుగుతున్న వివరాలను చూసి ప్రజలు అవాక్కు అవుతున్నారని చెప్పారు. ఈ సర్వే వల్ల ఎలాంటి ఉపయోగం ఉండబోదని, కేవలం కాలయాపన, ప్రజలను మభ్య పెట్టేందుకే సర్వే చేపట్టినట్లు ఉందని విమర్శించారు. పొంతనలేని సమాచారం అడుగుతుండటం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సర్వేను వ్యతిరేకిస్తున్నారని వివరించారు. నాడు కేసీఆర్ ఆధ్వర్యంలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రోజులోనే సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. సర్వే పూర్తి కాకుండా, బీసీ రిజర్వేషన్లు తేల్చకుండా సర్పంచ్ ఎన్నికలపై ఎలా ప్రకటన చేస్తారని ప్రశ్నించారు.

## బిసి గురుకుల మహిళా వ్యవసాయ కళాశాలలో టీచింగ్ అసోసియేట్ పోస్టులు



కరీంనగర్ నవంబర్ 11ప్రజావినికిడి:
కరీంనగర్ బిసి గురుకుల మహిళా వ్యవసాయ కళాశాల (బిఎస్సి ఆనర్స్) లో తాత్కాలిక ప్రాతిపదికన విధులు నిర్వహించేందుకు అగ్రికల్చర్ స్టాటిస్టిక్స్ లో టీచింగ్ అసోసియేట్ పోస్టుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించారు. ఇందుకు గాను అభ్యర్థులు సంబంధిత విభాగంలో పిహెచ్ డి లేదా ఎంఎస్సి (అగ్రికల్చర్) చేసి ఉండాలి. పిహెచ్ డి. నెట్ అర్హతలు కలిగి ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.మహిళా అభ్యర్థులు ఈనెల 15న తేదీ లోగా తమ పూర్తి వివరాలను (సివి/రెజ్యూమ్/ అకడమిక్ ప్రొఫైల్ )ను mjpkmagbsc2022@gmail.com మెయిల్ చేయాలని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు డెమో/ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని కళాశాల అసోసియేట్ డీన్ డా.వి. నరసింహారెడ్డి తెలిపారు. ఇంటర్వ్యూ తేదీలు త్వరలో తెలియజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 7680941504 నెంబర్ సంప్రదించాలని ఆయన సూచించారు.

## మావోయిస్టులు ‘జితేందర్ రెడ్డి’ సినిమా చూడాలి

**:కిషన్‌రెడ్డి**






హైదరాబాద్,నవంబర్ 11ప్రజావినికిడి:
మావోయిస్టులు తప్పకుండా ‘జితేందర్ రెడ్డి’ సినిమా చూడాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. అమీర్‌పేట్‌లోని ఓ థియేటర్లో ‘జితేందర్ రెడ్డి’ సినిమాను సోమవారం ఆయన వీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనతో పాటు జితేందర్ రెడ్డి బీజేవైఎంలో పనిచేశారని గుర్తు చేశారు. జగిత్యాల పరిసర ప్రాంతాల్లో పేదల పక్షాన నిలబడి జాతీయవాదం కోసం పోరాడారని అన్నారు. వరంగల్లో బీజేవైఎం సభ నిర్వహించినపుడు సుమారు 50 బస్సుల్లో జగిత్యాల నుంచి జనాన్ని తరలించి సభను జయప్రదం చేశారని అన్నారు. తన ప్రాణానికి ముప్పు ఉందని తెలిసినా వెనుకడుగు వేయని ధైర్యవంతుడు జితేందర్ రెడ్డి అని కొనియాడారు. మావోయిస్టులు ఆయనను చుట్టుముట్టి హత్య చేయడం చూశాను,హింస ద్వారా ఏమీ ఉపయోగం లేదని తెలిసినా తన మద్దతుదారులను కాపాడుకునేందుకు ఆయన తుపాకీ పట్టాల్సి వచ్చిందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు కూడా కొందరు తుపాకీ ద్వారానే రాజ్యాధికారం సాధిస్తామని భావిస్తున్నారని కిషన్‌రెడ్డి తెలిపారు. తుపాకీ బుల్లెట్ కంటే ఓటు బుల్లెట్ (బ్యాలెట్) ద్వారా సమాజంలో మార్పు సాధ్యమని అంబేద్కర్ చెప్పారని తెలిపారు. జితేందర్ రెడ్డి కి ప్రాణానికి హాని ఉందని తెలిసినా ఆయన తండ్రి మల్లారెడ్డి ఏనాడూ జితేందర్ రెడ్డి పోరాటానికి అడ్డు చెప్పలేదని అన్నారు. 72 బుల్లెట్లు జితేందర్ రెడ్డి శరీరంలో దింపారు. ఆ పోరాటంలో జితేందర్ రెడ్డి వీర మరణం పొందారని చెప్పారు. జితేందర్ రెడ్డి సినిమాను మావోయిస్టులు తప్పకుండా చూడాలని ఆయన పిలుపునిచ్చారు. మావోయిస్టులు హింసను వదిలేసి ప్రజాస్వామ్యంలోకి రావాలని సూచించారు

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# 2,94 లక్షల కోట్లతో ఎపి వార్షిక బడ్జెట్

**శాఖల వారీగా కేటాయింపులు**

పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు,
వ్యవసాయం, అనుబంధ రంగాలు -రూ.11,855 కోట్లు,
ఎస్సీ సంక్షేమం - రూ.18,497 కోట్లు,
ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు,
బీసీ సంక్షేమం - రూ.39,007కోట్లు, మైనార్టీల సంక్షేమం - రూ.4,376 కోట్లు, మహిళా శిశు సంక్షేమం - రూ.4,285 కోట్లు, మానవ వనరుల అభివృద్ధి - రూ.1,215 కోట్లు,
ఉన్నత విద్య - రూ.2,326 కోట్లు
ఆరోగ్య రంగం - రూ.18,421 కోట్లు,
పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి - రూ.16,739 కోట్లు,
పట్టణాభివృద్ధి - రూ.11490 కోట్లు,
గృహ నిర్మాణం - రూ.4,012 కోట్లు, జలవనరులు - రూ.16,705 కోట్లు,
పరిశ్రమలు, వాణిజ్యం - రూ.3,127 కోట్లు,
ఇంధన రంగం - రూ.8,207 కోట్లు, రవాణా, రోడ్లు, భవనాలు - రూ.9,554 కోట్లు,
యువజన, పర్యాటక, సాంస్కృతికం - రూ.322 కోట్లు,
పోలీస్ శాఖ - రూ.8,495 కోట్లు. పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ - రూ.687 కోట్లు,







- రెవెన్యూ వ్యయం అంచనా 2,35,916.99 కోట్లు
- రెవెన్యూ లోటు 34,743.38 కోట్లుగా అంచనా
- ద్రవ్యలోటు 68,742.65 కోట్ల రూపాయలు
- వ్యవసాయం, విద్య, సంక్షేమ రంగాలకు పెద్దపీట
- పాఠశాల విద్యకు రూ.29,909 కోట్లు
- వ్యవసాయం, రూ.11,855 కోట్లు
- ఎస్సీ సంక్షేమం కోసం రూ.18,497 కోట్లు
- ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు కేటాయింపు



**తొలిసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి పయ్యావుల**

అమరావతి, ,నవంబర్ 11ప్రజావినికిడి:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2,94,427.25కోట్లతో 2024-25 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన తొలి బడ్జెట్‌ను ప్రజల ముందుకు తీసుకొచ్చారు. ఆర్థిక ప్రగతి, సంక్షేమాన్ని సమానంగా ప్రజలకు అందించేందుకు ఈ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు. ఇందులో రెవెన్యూ వ్యయం అంచనా 2,35,916.99 కోట్ల రూపాయలు. మూలధన వ్యయం అంచనా 32,712.84 కోట్ల రూపాయలు. రెవెన్యూ లోటు 34,743.38 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. ద్రవ్య లోటు 68,742.65 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించారు. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో రెవెన్యూ లోటు 4.19 శాతంగానూ ద్రవ్యలోటు 2.12 శాతంగానూ ఉండవచు అంచనా కట్టారు. పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.11,855 కోట్లు, ఎస్సీ సంక్షేమం కోసం రూ.18,497 కోట్లు, ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు కేయించడం ద్వారా ఆయా రంగాలకు పెద్దపీట వేశారు. సవరించిన అంచనాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ వ్యయం 2,12,450 కోట్ల రూపాయలు అయితే మూలధన వ్యయం 23,330 కోట్ల రూపాయలుగా ఉందని పేర్కొన్నారు. . 2023-24 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటు దాదాపు 38,682 కోట్ల రూపాయలు కాగా, ద్రవ్యలోటు దాదాపు 62,720 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. ఇవి రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి.) లో వరుసగా 2.65 శాతంగానూ, 4.30 శాతంగానూ ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ చెప్పిన లెక్కల ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ లోటు 43,488 కోట్లు ఉంటే.. ద్రవ్యలోటు 52,509 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారు. రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు వరుసగా 3.3 శాతంగానూ, 3.98 శాతంగానూ తెలిపారు. గత మేలో ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఓటాన్ అకౌంట్‌తో నడిపిస్తూ వచ్చారు. తాజాగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో
వివిధ కీలక రంగాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో కృషి చేస్తామని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా 'తల్లికి వందనం' పథకానికి నిధులు కేటాయిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే 1-12వ తరగతి విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ విద్యకు దూరం కాకూడదనేది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. త్వరలో నే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇకపోతే లోపభూయిష్టమైన ఎక్సైజ్, ఇసుక విధానాలతో ఆదాయానికి గండిపడిందని ఆర్థికమంత్రి వివరించారు. ప్రభుత్వ పన్నులు దారి మళ్ళించి 25 ఏళ్ల భవిష్యత్తు ఆదాయం తగ్గించడం, పరిమితికి మించి రుణాలను అధిక వడ్డీ రేట్లకు తీసుకోవడం,రేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ఉల్లంఘించి రుణాలు తీసుకోవడం, కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల మళ్ళింపు వంటివన్నీ ఆర్థికరంగాన్ని కుదేలు చేశాయని అన్నారు. పిల్లల పౌష్టిక ఆహారం కోసం చిక్కి, వైద్య సామాగ్రి వంటి ముఖ్యమైన పథకాలకు చెల్లింపుల నిలుపుదల చేశారని మండిపడ్డారు. స్థానిక సంస్థల నిధుల మళ్ళింపు, ఉద్యోగులకు పేరుకుపోయిన బకాయిలు, వివిధ పనులకు చెందిన బిల్లుల బకాయిలు, ప్రాజెక్టుల నిధులు స్తంభింపజేయడంతో నీటిపారుదల రంగం కుదేలు కావడం,ఇంధన రంగ విధ్వంసం, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ ఏర్పాటుతో కార్పొరేషన్ల నిధుల మళ్ళింపు వంటివన్నీ దెబ్బతీసాయని అన్నారు.

# చంద్రబాబు పెద్ద మాయగాడు

## ట్విటర్ వేదికగా పలు విమర్శలు సంధించిన వైఎస్ జగన్

అమరావతి నవంబర్ 11ప్రజావినికిడి:
చంద్రబాబు ఎన్ని వేషాలైనా వేస్తాడు.. మాయచేస్తాడు.. మభ్యపెడతాడు.. ఇది ఆయన నైజాం.. అని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ట్విటర్ వేదికగా విమర్శించారు. తాజాగా విజయవాడ నుంచి శ్రీశైలం వరకూ సీ-ప్లేన్ ద్వారా చేసిన పర్యటన ఇలాంటిదే. సెల్‌ఫోన్, కంప్యూటర్లు కూడా తానే కనిపెట్టానని రెండు దశాబ్దాలుగా కబుర్లు చెప్తున్న చంద్రబాబు, ఇప్పుడు సీ-ప్లేన్ మీద కూడా కహానీలు మొదలెట్టేశారు. దేశంలోనే తొలిసారి అన్నట్టు, మరెక్కడా లేనట్టు, సీ-ప్లేన్ నడిపితే చాలు రాష్ట్రాభివృద్ధి జరిగిపోయినట్టు బిల్డప్ ఇస్తున్నారు. చంద్రబాబు బిల్డప్, ఎల్లోమీడియా డప్పాలు చూస్తుంటే పిట్టలదొర డైలాగులు గుర్తుకు వస్తున్నాయి. ఓవైపు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో ప్రజల సంపదగా నిర్మిస్తూ సృష్టించిన మెడికల్ కాలేజీలు, పోర్టులను ప్రైవేటీకరిస్తూ, స్కాంలు చేస్తూ తన మనుషులకు తెగనమ్ముతూ, మరోవైపు దీనిమీద ప్రజల్లో చర్చ జరగకూడదనే సీ-ప్లేన్‌తో అభివృద్ధి ఏదో జరిగి పోయినట్లు పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు అని జగన్



వ్యాఖ్యానించారు. ప్లేన్ ఇప్పటిది కాదు. దాదాపు 114 ఏళ్ల క్రితమే 1910లో నడిచింది. మన దేశంలో కేరళలో 2013లో మొదలయ్యి తర్వాత నిలిపేశారు. గుజరాత్‌లో 2020లో సర్వీసులు నడవటం మొదలుపెట్టినా అవి కూడా పలుమార్లు నిలిచిపోయాయి. ప్రతిరాష్ట్రంలోనూ అనేక రిజర్వాయర్లు, డ్యాంలు ఉన్నాయి. మరి ఎందుకు ఆయా రాష్ట్రాల్లో ఇలాంటి ప్రయోగాలు కొనసాగడం లేదు? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. సీప్లేన్ ఆపరేషన్స్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాంకేతిక సమస్యలు, ప్రయాణికుల భద్రతాపరమైన అంశాలతోపాటు నిర్వహణా భారం దీనికి ప్రధాన కారణాలని అనేక మీడియా సంస్థలు కథనాలను ప్రచురించాయి. ఇలాంటి 14 మంది ప్రయాణికుల సీ-ప్లేన్ సర్వీసులను అభివృద్ధికి ఒక ప్రమాణంగా చంద్రబాబు గొప్పగా చెప్పుకోవడం, దాన్ని ఎల్లోమీడియా కీర్తించడం, పరస్పరం డప్పాలు కొట్టుకోవడం కాదా? అని జగన్ నిలదీశారు. సంపద సృష్టించడమంటే ప్రభుత్వ రంగంలో పోర్టులు నిర్మించి తద్వారా అభివృద్ధిచేసి ప్రభుత్వానికి ఆదాయం కల్పించడం, ప్రభుత్వరంగంలో మెడికల్ కాలేజీలు కట్టి ప్రజలకు అందుబాటులోకి ఉచితంగా నాణ్యమైన, అత్యాధునిక వైద్యాన్ని అందించడం లాంటి కార్యక్రమాలు చంద్రబాబూ? సీ-ప్లేన్‌మీద పబ్లిసిటీ స్టంట్లు కావ అని జగన్ ఎద్దేవా చేశారు. చంద్రబాబు రూ.8,480 కోట్లతో ప్రభుత్వ రంగంలో, మారుమూల ప్రాంతాల్లో అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తెస్తూ, తద్వారా మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రిని తీసుకొస్తూ, కొత్తగా 17 మెడికల్ కాలేజీలు కట్టడం సంపద సృష్టి అవుతుందా? లేక వాటిని ప్రైవేటీకరిస్తూ మీ మనుషులకు స్కామ్‌లు చేస్తూ అమ్మాలనుకోవడం సంపద సృష్టి అవుతుందా? అని జగన్ ప్రశ్నించారు.

# గురువారానికి అసెంబ్లీ వాయిదా

అమరావతి,నవంబర్ 11ప్రజావినికిడి:
ఏపీ అసెంబ్లీ, శాసనమండలి వాయిదా పడ్డాయి. రేపు (నవంబరు 12) ఉదయం ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. రేపు మధ్యాహ్నం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. కాగా, అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందించారు. నవంబరు 22 వరకు అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు ఏదో లాంఛనంగా అన్నట్టుగా కాకుండా, సీరియస్ గా జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బడ్జెట్ పై రేపు ఎమ్మెల్యేలందరికీ శిక్షణ తరగతులు ఉంటాయని అయ్యన్నపాత్రుడు తెలిపారు. వచ్చే శనివారం కూడా సభ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. బిల్లులు, చర్చలకు సమయం లభించేలా రెండు పూటలా సభ నిర్వహిస్తామని చెప్పారు. ఎనిమిది బిల్లులు సహా, వివిధ ప్రభుత్వ పాలసీలకు ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదం లభించనుందని పేర్కొన్నారు.

# ఫార్మాసిటీతో వ్యవసాయానికి ఉరి

## పచ్చని పంటపొలాలు ధ్వంసం చేయడం దారుణం

## వికారాబాద్ ఘటనపై మండిపడ్డ హరీష్ రావు




హైదరాబాద్,నవంబర్ 11ప్రజావినికిడి: వికారాబాద్ జిల్లా ఫార్మాసిటీ ఘటనపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. గరీబీ హటావో అని ఇందిరా గాంధీ గారు పిలుపునిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుంచి కిసాన్ హటావో అని పిలుపు నిస్తున్నారు రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందని అన్నారు. ఆ రాయి ఈరోజు ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడిందన్నారు. అందుకే రైతులు రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద చూపుతున్నారని తెలిపారు.్ర ÷శివంత్ చేస్తున్న అసమర్థ పాలనకు ఐఎఎస్ లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. ఫార్మా సిటీ కోసం కేసీఆర్ హైదరాబాద్‌కు దగ్గరగా కాలుష్యం లేకుండా జీరో వ్యర్థాలతో 15 వేల ఎకరాలు సేకరించి సిద్ధం చేసినట్లు తెలిపారు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చిన దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో ఫార్మా చిచ్చు బెడుతున్నారంటూ మండిపడ్డారు. జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి ఉందన్నారు. ఫార్మాసిటీ కోసం సేకరించిన భూమిని తన రియల్ ఎస్టేట్ దందా కోసం వినియోగించే కుట్రతో ఈ సమస్య మొదలైందన్నారు. 'నీ మీద, నీ పాలన మీద తిరగబడని వర్గం ఏదైనా ఉందా రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా పిచ్చి పనులు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని, పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి' అని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# శివనామస్మరణతో శ్రీశైల మహాక్షేత్రం

శ్రీశైలం నవంబర్ 11ప్రజావినికిడి:
శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో పుర వీధులన్నీ కిటకిటలాడాయి. కార్తీక మాస శోభను సంతరించుకున్న శ్రీశైల మహాక్షేత్రం శివనామస్మరణతో మార్మోగింది. వరుసగా వారాంతపు సెలవులు కలిసి రావడంతో కుటుంబసమేతంగా క్షేత్రానికి చేరుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన యాత్రికులు తెల్లవారుజామునే తలనీలాలు సమర్పించుకుని. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గంగాధర మండపం, ఉత్తర మాడవీధి వద్ద దీపాలు వెలిగించుకొని పూజలు చేసుకొన్నారు. అనంతరం



భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనాలకు బారులుదీరుతూ ఉచిత దర్శనానికి రెండు గంటలు, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనానికి గంట సమయం పడుతున్నట్లు పీఆర్వో శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ మాడవీధిలో సాయత్రం కళాకారులు చేసిన సంప్రదాయ నృత్యాలు అందరినీ అలరించాయి. శని, ఆదివారాల్లో క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు కుటుంబ సభ్యులతో బస చేసేందుకు సదుపాయాలు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దేవస్థాన వసతి గృహాలతో పాటు నిత్యాన్నదాన సత్రాల్లో అద్దె గదులు, డార్మెటరీలు లభించక పోవడంతో ఉద్యానవనాలు, ఫుట్‌పాత్‌లపై నిద్రించడం కష్టంగా ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక పర్వ దినాల్లో సామాన్య భక్తులు కూడ బస చేసేందుకు వీలుగా ప్రత్యేక వసతి సదుపాయాలను కల్పించాలని యాత్రికులు కోరుతున్నారు.

# పుష్ప-2 ట్రైలర్ విడుదల బీహార్ గడ్డపై...
# అల్లు అర్జున్ అనౌన్స్ మెంట్




టాలీవుడ్ హీరోలు తమ పరిధిని మరింత పెంచుకునే పనిలో పడ్డారు. రామ్ చరణ్ తన గేమ్ చేంజర్ టీజర్ ను యూపీ రాజధాని లక్నోలో విడుదల చేయగా... ఇప్పుడు అల్లు అర్జున్ కూడా ఉత్తరాదిపై కన్నేశారు. పుష్ప-2 ట్రైలర్ ను బీహార్ గడ్డపై విడుదల చేయాలని నిర్ణయించారు.

పుష్ప-2: ది రూల్ చిత్రం ట్రైలర్ ను నవంబరు 17న పాట్నాలో విడుదల చేస్తున్నామని అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ ప్రకటన వచ్చిందో లేదు, బన్నీ ఫ్యాన్స్ సంబరాలు షురూ చేశారు. ఫేస్ బుక్, ట్విట్టర్ లో ఎక్కడ చూసినా పుష్ప-2 ట్రైలర్ గురించే చర్చ నడుస్తోంది. అల్లు అర్జున్-సుకుమార్ కాంబోలో వచ్చిన పుష్ప చిత్రం ఎంతటి ఘనవిజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు పుష్ప-2 మూవీ... తొలి పార్టును మించిపోయేలా ఉంటుందని చిత్రయూనిట్ కాన్ఫిడెంట్ గా చెబుతోంది. దానికి తగ్గట్టే మీడియాలోనూ, సోషల్ మీడియాలోనూ పుష్పరాజ్ బజ్ ఓ రేంజ్ లో కొనసాగుతోంది. ఇప్పుడు బీహార్ రాజధాని పాట్నాలో ట్రైలర్ రిలీజ్ ప్లాన్ చేయడం ద్వారా మేకర్స్ తమ పంథాను స్పష్టం చేశారు. ఆలిండియా లెవెల్లో ఓపెనింగ్స్ కొల్లగొట్టాలన్నదే వారి ఉద్దేశమని అర్థమవుతోంది. అందుకే పుష్ప-2 చిత్రాన్ని ఉత్తరాది ఆడియన్స్ కు మరింత చేరువ చేసేలా ఈవెంట్లు నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది.

కాగా, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రం డిసెంబరు 5న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజవుతోంది. ఇందులో అల్లు అర్జున్ సరసన రష్మిక మందన్న కథానాయిక కాగా... తొలిపార్టులో చివర్లో వచ్చి అదరగొట్టిన ఫహాద్ ఫాజిల్... సెకండ్ పార్టులో ఫుల్ టైమ్ ఊపేయనున్నాడు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. పుష్ప చిత్రంలో సమంత ఐటమ్ సాంగ్ ఎంత హిట్టయిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు పుష్ప-2లో ఐటమ్ సాంగ్ ను శ్రీలీలపై తెరకెక్కిస్తున్నారు. 'కిస్సిక్' అంటూ సాగే ఈ సాంగ్ పై అభిమానుల్లో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# సినీ కార్మికులకు శుభవార్త
## ఇళ్లు ఇప్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి హామీ



టాలీవుడ్ సినీ కార్మికులకు సంబంధించి తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి శుభవార్త చెప్పారు. అర్హులైన సినీ పరిశ్రమ కార్మికులకు హైదరాబాద్ చిత్రపురి కాలనీలో ఇళ్లు ఇప్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అదేవిధంగా చిన్న సినిమాలు తీసే వారికి థియేటర్లు ఇప్పించే బాధ్యత తనదని చెప్పారు. సోమవారం తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు సినిమాలు అంటే చాలా ఇష్టమని అన్నారు. మన రాష్ట్రంలో చాలా ప్రతిభావంతులైన ఆర్టిస్టులు, డైరెక్టర్లు, నిర్మాతలు ఉన్నారన్నారు. వారిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. పాన్ ఇండియా సినిమాలు తీసే సత్తా తెలంగాణ వారికీ ఉందన్నారు. లోకల్ టాలెంట్‌ను అందరూ సపోర్ట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇక చిత్రపురి కాలనీలో ఇళ్ల స్థలాలు ఇచ్చిన తర్వాతనే తనకు సన్మానం చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# డైరెక్టర్ రాంగోపాల్ వర్మపై కేసు



ప్రముఖ డైరెక్టర్ రాంగోపాల్ వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. 'వ్యూహం' సినిమా సమయంలో చంద్రబాబు, లోకేశ్, బ్రాహ్మణిని కించపరిచేలా పోస్టు పెట్టారని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రామలింగం ఫిర్యాదు చేశారు. దీంతో మద్దిపాడులో ఐటీ చట్టం కింద రాంగోపాల్ వర్మపై కేసు నమోదు చేశారు. కాగా చంద్రబాబు, పవన్, లోకేశ్ పై అనుచిత పోస్టులు పెట్టిన పలువురు వైసీపీ కార్యకర్తలను ఇప్పటికే అరెస్టులు చేస్తున్న విషయం అందరికి తెలిసిందే.

# ఆ రెండు సినిమాల మధ్య పోటీ



రామ్ చరణ్ గేమ్ ంజర్ టీజర్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గేమ్ చేంజర్ టీజర్‌ను ఫ్యాన్స్, యాంటీ ఫ్యాన్స్ అందరూ కూడా పోస్ట్ మార్టం చేసేసి.. చిన్న చిన్న డీటైలింగ్స్‌ను పట్టుకుని స్టోరీలను అల్లేస్తున్నారు. ఇక ట్రోలింగ్ బ్యాచ్ అయితే రెడీగానే ఉంటుందన్న సంగతి తెలిసిందే. చాలా రోజులకు ఓ కలర్ ఫుల్, గ్రాండియర్ సినిమాను చూడబోతోన్నట్టుగా అనిపిస్తోందని శంకర్ ఫ్యాన్స్ అయితే సంబరంగానే ఉన్నారు. ఇది ప్యూర్ శంకర్ మార్క్ చూపించే సినిమాగా రాబోతోందని టీజర్ చూస్తే తెలుస్తోంది. రామ్ చరణ్ గేమ్ చేంజర్ టీజర్ థీమ్‌ను సాయంత్రం (04:05) విడుదల చేస్తారట. అదే టైంకి పుష్ప 2 నుంచి అదిరిపోయే, అందరూ ఎదురుచూసే అప్డేట్ ఇస్తామని మైత్రీ ప్రకటించింది. ఇలా ఒకే టైంకి అటు గేమ్ చేంజర్, ఇటు పుష్ప 2 అప్డేట్లు రాబోతోన్నాయి. మరి ఈ అప్డేట్లతో సోషల్ మీడియా మొత్తం ఈ రెండు హ్యాష్ ట్యాగ్‌లే కనిపిస్తుంటాయి. అసలే ఇప్పటికే గేమ్ చేంజర్ టీజర్ రికార్డులు అంటూ మెగా ఫ్యాన్స్.. దేవర టీజర్, పుష్ప టీజర్‌ల రికార్డులను తెరపైకి తీసుకు వస్తున్నారు.

సోషల్ మీడియాలో ఫ్యాన్ వార్‌లు ఎక్కువ అవుతున్న సంగతి తెలిసిందే. బన్నీ వర్సెస్ మెగా ఫ్యాన్స్ అన్నట్టుగా ఈ తరుణంలోనే మట్కా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో వరుణ్ తేజ్ మాటలతో అగ్గి రాజేశాడు. ఎక్కడి నుంచి వచ్చామో.. ఎలా వచ్చామో అన్నది మర్చిపోతే.. అసలు సాధించిన సక్సెస్ వృథా అని అన్నాడు. ఈ మాటలు బన్నీకి కౌంటర్ అని మెగా ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు. దీంతో మరోసారి అల్లు వర్సెస్ మెగా అన్నట్టుగా నెట్టింట్లో వార్ మొదలైంది. ఇలా ఫ్యాన్ వార్ ఉన్న టైంలోనే మైత్రీ నుంచి పుష్ప ట్రైలర్ అప్డేట్, గేమ్ చేంజర్ నుంచి టీజర్ థీమ్ రాబోతోంది. ఈ రెండు సినిమాల ఫలితాల తరువాత ఫ్యాన్స్ ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి. అసలే ఈ రెండు పాన్ ఇండియా మార్కెట్‌ను టార్గెట్ చేసి బరిలోకి దిగుతున్న సంగతి తెలిసిందే.



# ఆలియాభట్‌తో నాగ్ అశ్విన్ బిగ్ ప్రాజెక్టు




యువ దర్శకుడు నాగ్ అశ్విన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. దిగ్గజ దర్శకుడు శేఖర్ కమ్ముల దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్‌ను ప్రారంభించి తొలి సినిమా ఎవడే సుబ్రమణ్యం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. నాని హీరోగా వచ్చిన ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ కీలక పాత్రలో నటించాడు. ఈ చిత్రం అనంతరం కీర్తి సురేష్‌తో ఏకంగా మహానటి అంటూ సూపర్ హిట్ అందుకున్నాడు నాగ్. తర్వాత ప్రభాస్‌తో ఏకంగా కల్కి సినిమా తీసి బ్లాక్ బస్టర్ సాధించడమే కాకుండా రూ.1200 కోట్ల వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. ప్రభాస్ ప్రస్తుతం బిజీగా ఉండడం. కల్కి 2 పనులు ఇంకా కంప్లీట్ అవ్వకపోవడంతో వేరే ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించే పనిలో పడ్డాడు నాగ్ అశ్విన్. నాగ్ ప్రస్తుతం ఒక లేడి ఓరియెంటెడ్ పాన్ ఇండియా స్క్రిప్ట్‌ను రెడీ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో ఫిమేల్ లీడ్ రోల్‌లో బాలీవుడ్ నుంచి అలియా భట్‌ని నాగ్ తీసుకుబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే అలియా భట్ ఫిమేల్ లీడ్ రోల్‌లో చేసిన హైవే, గంగుబాయి కతియావాడి, డియర్ జిందగి, జిగ్రా, రాజీ చిత్రాలు హిట్ అవ్వడంతో అలియానే ఈ పాత్రకు సెట్ అవ్వుతుందని నాగ్ అశ్విన్ భావిస్తున్నట్లు సమాచారం. కాగా ఈ సినిమాను వైజయంతి మూవీస్ బ్యానర్‌తో పాటు బాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ నిర్మించబోతున్నట్లు టాక్.

# విజయ్ 'సాహిబా' ఆల్బమ్ ప్రోమో విడుదల




రౌడీ హీరో విజయ్ దేవరకొండ బాలీవుడ్‌లో ప్రైవేట్ ఆల్బమ్ చేస్తున్న విషయం తెలిసిందే. హీరియే పాటతో క్రేజ్ తెచ్చుకున్న బాలీవుడ్ సెన్సేషనల్ సింగర్ జాస్లీన్ రాయల్ విజయ్‌తో ఈ ఆల్బమ్ చేస్తుంది. 'సాహిబా' అంటూ ఈ ఆల్బమ్ రానుండగా.. ఇందులో విజయ్ సరసన రాధిక మోహన్ నటిస్తుంది. ఇప్పటికే రాధికా- జస్లీన్ రాయల్ కాంబినేషన్‌లో వచ్చిన 'నై జానా' సాంగ్ సూపర్ సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. దీంతో ఈ సాంగ్ ఎలా ఉండబోతుందని ప్రేక్షకుల ఎదురుచూస్తున్నారు. ఈ ఆల్బమ్‌కి సంబంధించి ఇప్పటికే ఫస్ట్ లుక్‌లు విడుదల చేయగా.. ఆకట్టుకుంటున్నాయి. ఈ సాంగ్‌ను నవంబర్ 15న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా 'సాహిబా' ఆల్బమ్ నుంచి ప్రోమోను విడుదల చేసింది. ప్రోమో చూస్తుంటే ఇందులో విజయ్ ఫొటోగ్రాఫర్‌గా కనిపించబోతున్నాడు.

# పవన్ వీరమల్లు కంటే ముందు 'ఓజీ'..!



పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటికీ మధ్యలో ఉన్న హరి హర వీరమల్లు, ఓజీ సినిమాల షూటింగ్స్‌ను ముగించేందుకు వీలున్నప్పుడు డేట్లు ఇస్తూ వస్తున్నారు. ఇటీవల వారం రోజులు ఓజీ కోసం, మరో వారం రోజులు హరిహర వీరమల్లు సినిమా కోసం కేటాయించి షూటింగ్‌లో పాల్గొన్న విషయం తెల్సిందే. ఈ రెండు సినిమాలు సైతం వచ్చే ఏడాది సమ్మర్‌లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఎవరికి వారు తమ సినిమాను సమ్మర్ కానుకగా విడుదల చేస్తామని ప్రకటించారు. ఇంతకు 2025 సమ్మర్‌లో పవన్ నుంచి రాబోతున్న సినిమా ఏది అంటే 'ఓజీ' అనే పేరు ఎక్కువగా వినిపిస్తోంది. హరిహర వీరమల్లు సినిమాను సమ్మర్‌కు విడుదల చేయాలని నిర్ణయించుకున్నప్పటికీ షూటింగ్ ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఓజీ సినిమా షూటింగ్‌ను ముందుగా పూర్తి చేయాలని పవన్ భావిస్తున్నారట. అదే కనుక నిజం అయితే ఓజీ సినిమా వచ్చే ఏడాది సమ్మర్‌లోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎప్పటిలాగే హరి హర వీరమల్లు సినిమా విడుదల తేదీ మళ్లీ వాయిదా పడే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఓజీ సినిమా విడుదల అయిన కొన్ని నెలల తర్వాత వీరమల్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది ఇప్పటికే హరి హర వీరమల్లు సినిమాను రెండు పార్ట్‌లుగా విడుదల చేయబోతున్నారనే ప్రకటన వచ్చింది. మొదటి పార్ట్ విడుదల తర్వాత ఓజీ ఉంటుంది, ఆ తర్వాత రెండో పార్ట్ ఉంటుందని ఇన్నాళ్లు ప్రచారం జరిగింది. కానీ హరి హర వీరమల్లు సినిమా విషయంలో చాలా ఆలస్యం జరుగుతుంది. భారీ ఎత్తున గ్రాఫిక్స్ వర్క్ చేయాల్సి ఉండటంతో పాటు, పవన్ కళ్యాణ్ కి సంబంధించిన సన్నివేశాలు ఇంకా చాలానే ఉన్నాయి. అందుకే ఓజీ – ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్ సినిమాతో పవన్ ముందు ప్రేక్షకుల ముందుకు వచ్చి సర్‌ప్రైజ్ చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. సాహో వంటి బ్లాక్ బస్టర్ విజయం తర్వాత సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా ఓజీ. పవన్ కళ్యాణ్ ను గ్యాంగ్‌స్టర్‌గా చూడాలని ఫ్యాన్స్ కోరుకుంటూ ఉంటారు. ఫ్యాన్స్ ఎలా అయితే కోరుకుంటున్నారో అలా ఈ సినిమాలో సుజీత్ చూపించబోతున్నాడు అంటూ మేకర్స్ చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ ఓజీ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. రికార్డ్ బ్రేకింగ్ వసూళ్లు నమోదు అయ్యే విధంగా ఓజీ ఉంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హస్మీ, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. తమన్ అందిస్తున్న సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613